# మహారాష్ట్ర రాజ్య మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత శిక్షణ మండలి, పుణె-411004

### కృత్యపత్రిక ద్వారా జరుగు మూల్యాంకనం కోసం అవసరమగు అధ్యయన-అధ్యాపన సంబంధిత సూచనలు:

1) కృత్యపత్రిక ద్వారా విద్యార్థుల మూల్యాంకనం చేయబోతున్నప్పటికిని, పాఠ్యపుస్తకంలో ఎటువంటి మార్పులు చేయబడలేదు.

2) పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలు అధ్యయనం కోసం ఆవశ్యకమైనవి, అయినప్పటికి వాటిని కృత్యం ద్వారా క్రమబద్ధీకరించుకొని పరీక్ష తీసుకోవడం సాధ్యమవుతుంది.

3) పాఠాలను బోధించునపుడు, కృత్యం ద్వారా బోధన జరుగునట్లు ఉపాధ్యాయులు దృష్టిపెట్టడం అవసరం.

4) జ్ఞాన నిర్మితివాదం యొక్క వివిధ తత్వాలను ముందుంచుకొని అవి అధ్యాపన, అధ్యయనాలలో అత్యధిక ప్రమాణంలో వచ్చునట్లు చూడడం అవసరం.

5) కృత్యపుస్తకం అతిత్వరలో అందించబడుతోంది. దానిని పాఠమునుబట్టి వివిధ కృత్యాలను సాధన చేయుటకు ఉపయోగించండి.

6) విద్యార్థుల నుంచి ఆశించిన ప్రతిస్పందన గురించి వారితో తప్పకుండా చర్చించాలి.

**కృత్యపత్రిక తయారు చేయు (Paper-setters) వారికి సూచనలు-**

కృత్యపత్రిక తయారు చేయడం, ఉత్తరపత్రిక తయారు చేయడం కంటే కష్టమైనది. సాంప్రదాయక ప్రశ్న పద్ధతికి బదులు కృత్యం ద్వారా జరుగు మూల్యాంకనం అను మార్పును దృష్టియందుంచుకోవడం అవసరం. మూల్యాంకనంలో పరీక్ష అనునది నీరసంగా విసుగును కలిగించేదిగా ఉండకూడదు. అది ఆనందదాయకంగాను, మానసిక ఒత్తిడి లేకుండా ఉండాలని గుర్తుంచుకోవాలి. అలాగే మూల్యాంకనం అనునది ప్రత్యక్ష జీవనంతో సంబంధం కలిగి ఉండాలి. అందులో జ్ఞాన నిర్మితివాదంలోని తత్వాలను ఉపయోగించి కృత్యపత్రిక తయారు చేయాలి. ప్రశ్నార్థక వాక్యాల సహాయంతో చేయు మూల్యాంకనంతోపాటు కృత్యాల ద్వారా విద్యార్థులు ఆర్జించిన విద్యను పరీక్షించడం ఆశించడమైనది. విద్యార్థుల జ్ఞాపకశక్తిని పరీక్షించుటకు ప్రాధాన్యతనిచ్చు ప్రశ్నలకు బదులు సమస్యలను నివారించు కృత్యం చేయడం ఆశించడమైనది.

**ప్రశ్నించువారు (Paper-setters) కృత్యపత్రిక తయారు చేయునపుడు కింది సూచనలను గుర్తుంచుకోవాలి.**

(అ) కృత్యపత్రిక తయారుచేయు ముందు-

1) భాష, అధ్యయన ఉద్దేశాలు స్పష్టంగా తెలిసి ఉండాలి. మరియు పూర్తిగా సాధన చేసి యుండడం అవసరం.

2) నైపుణ్యాన్నిబట్టి కృత్యాన్ని నిర్ధారించడానికి వివిధ రకాల కృత్యాలు చేయడం అవసరం. దానివలన ఒకేరకమైన కృత్యం కృత్యపత్రికలో పునరావృతం కాకుండా ఉంటుంది.

3) ప్రతి కృత్యం ద్వారా ఏ నైపుణ్యాన్ని పరీక్షించబోతున్నామో నిర్ధారించడం అవసరం.

4) అవగాహన నైపుణ్యాన్ని పరీక్షించడానికి పరిచ్ఛేదం ఎంపికపట్ల జాగ్రత్త వహించాలి. ఈ పరిచ్ఛేదం ప్రణాళిక స్వరూపంలో నమోదు చేసిన పదాలకు పరిమితమై ఉండాలి. అర్థవంతంగా ఉండునట్టి పరిచ్ఛేదాన్ని ఎంపిక చేసుకోవాలి. పాఠ్యపుస్తకంలో పరిచ్ఛేదంలో అనవసరమైన మార్పులు చేయకూడదు. చాలా పెద్దదిగా లేదా చాలా చిన్నదిగా పరిచ్ఛేదం ఉండకూడదు. పరిచ్ఛేదంలోని సందర్భం పూర్తిగా ఉండాలి. ఒకే పాఠంలో రెండు పరిచ్ఛేదాలు ఉండకూడదు. వివిధ రకాల కృత్యాలు కలిగియున్న పరిచ్ఛేదాన్ని ఎంపిక చేసుకోవాలి.

5) కృత్యం కోసం అవసరమగు వివిధ ఆకృతులు సకారణంగా సహేతుకంగా ఉండాలి. అకారణంగా వివిధ జ్యామితి ఆకృతులను ఉపయోగించకూడదు.

6) కృత్యం చేయడానికి అవసరమగు సూచనలు స్పష్టంగా ఉండాలి. వాటి ద్వారా ఎటువంటి భ్రమ ఏర్పడకూడదు. విద్యార్థులు రాయు జవాబు ఎంతవరకు ఆశించడమైనది స్పష్టంగా తెలియజేయాలి.

7) మొత్తం కృత్యపత్రికలో ఒక రకమైన కృత్యం ఒకేసారి రావాలి. పునరావృతం కాకూడదు.

8) ఉపప్రశ్నలనుబట్టి మార్కులు మరియు ఆశించిన జవాబుల సంఖ్య కలవాలి. ఒక ఉపప్రశ్నకు $1/2$ మార్కు కంటే తక్కువ ఇవ్వడం సాధ్యంకాదని గుర్తుంచుకోవాలి.

9) కృత్యాల కూర్పు ఆకర్షణీయంగా ఉండాలి. అయితే అవి సకారణంగా ఉండాలి.

10) ఉపయోగ (ఉపయోజన) లేఖనం కోసం కృత్యం తయారు చేయునపుడు, లేఖనం కోసం విద్యార్థులకు లేఖనాంశాలు లభించే విధంగా చూడాలి.

11) ఉపయోగ లేఖనం కోసం ఇచ్చిన విషయంలో ఎటువంటి సమాజ, మత, జాతి, భాష, లింగ భేదం మొదలైన వాటిపై పక్షపాత దూషనలు ఉండకూడదు. సమాజంలో వివాదాలు సృష్టించే అక్షేపణీయమైన విషయాలు ఉండకూడదు.

12) కృత్యం తయారు చేయునపుడు దాని సంపూర్ణ సందర్భం ఎంపిక చేయబడిన పరిచ్ఛేదం పైననే ఆధారితమై ఉండాలి. పాఠం లోని ఇతర భాగంపై ఆధారపడిన సందర్భం కృత్యంలో ఉండకూడదు.

(ఆ) (1) కృత్యపత్రిక తయారు చేయునపుడే ఆశించిన ఉత్తర పత్రిక కూడా తయారు చేయాలి.

(2) ఏ అంశానికి ఎన్ని మార్కులుఆశించడమైనది, స్పష్టంగా తెలియజేయాలి.

**వివిధ రకాల కృత్యాలు :**

- అల్లిక (వెబ్) ఆధారంగా అంశములను వివరించుట
- ఎవరు ఎవరితో పలికిరి
- వాక్యాల అమరిక
- తప్పొప్పులు
- ఖాళీలు పూరించుట
- కుండలీకరణంలో పదాల నిచ్చి ఖాళీలను పూరించుట
- స్వీయస్పందన (స్వీయవ్యక్తీకరణ)
- జతపరచుట
- వ్యతిరేకార్థకములు
- సమానార్థకములు
- సొంత వాక్యాలు
- భాషాభాగాలు గుర్తించుట
- ప్రత్యయాలకు విభక్తులు రాయడం
- సరైన సమాధానాన్ని గుర్తించుట మొదలగు రూపములు.